తాగునీటి సమస్య తలెత్తొద్దు

● గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3 : వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి అనసూయ(సీతక్క) ఆదేశించారు. శనివారం ములుగు జిల్లా నుంచి ప్రత్యేకాధికారుల బాధ్యతలు, విధుల నిర్వహణపై కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ప్రత్యేకాధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా ఇంటింటికీ తిరిగి సమస్యలను గుర్తించాలని.. వాటి పరిష్కారానికి నియోజకవర్గానికి రూ.10కోట్ల చొప్పున కేటాయించిన నిధులను ఖర్చు చేసుకోవచ్చన్నారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 461 జీపీలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. గ్రామ పంచాయతీలకు నియమించబడిన ప్రత్యేక అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీసీలో ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత్‌రావు, జిల్లా నుంచి అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, డీఆర్‌డీఏ నర్సింగరావు, డీపీవో కృష్ణ, జెడ్పీ సీఈవో ఉష, పీఆర్‌ఈఈ దామోదర్‌రావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రావు, ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

ఊర్కొండలో పటాకులు కాలుస్తున్నబీఆ ర్ఎస్ శ్రేణులు

ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

ఊర్కొండ, ఫిబ్రవరి 3 : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో భారీగా పటాకులు కాల్చి వేడుకలను జరుపుకొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నెమరేసుకున్నారు. అనంతరం ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి అలయంలో ప్రత్యేక పూజలు చేసి జడ్చర్లలో చంద్రాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు జనార్దన్‌రెడ్డి, నాయకులు గిరినాయక్, జంగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

● ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో నాగర్‌కర్నూల్‌కు చెందిన రోడ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ సభ్యులు ముద్రించిన కరపత్రాలను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్ నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు రోడ్డుపైకి వచ్చినపుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. రోడ్ సేఫ్టీ కరపత్రాలను ముద్రించి అవగాహన కల్పిస్తున్న ఆర్గనైజేషన్ అధ్యక్షుడు వెంకటేశ్, సభ్యులను ఎస్పీ అభినందించారు.

కరపత్రాలనుఆ విష్కరిస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

బడ్జెట్ ప్రతులను దహనం చేసిన రైతులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 3 : లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరును పరిశీలిస్తే వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్నట్లుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలపీరు విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తీరుకు నిరసనగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రూ.2,22,281 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంగా కేటాయించింది రూ.1,17,528. 79 కోట్లు మాత్రమేనన్నారు. కార్యక్రమంలో రైతులు నాగశేషి, బాలకృష్ణ, శివశంకర్, రామకృష్ణ, బాలయ్య, పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో కూడిలలో మాట్లాడుతున్న బాలపీరు

గిరిజనులను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

అచ్చంపేట, ఫిబ్రవరి 3 : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ గిరిజనులను నిరాశపర్చిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, శంకర్‌నాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 బడ్జెట్‌లో రూ.8,451 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి రూ. 7273 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా మిగిలిన రూ. 1,178 కోట్లు దారిమళ్లించిందన్నారు. 2023-24 బడ్జెట్‌లో రూ.12,461 కోట్లు కేటాయించి సవరించిన అంచనాలలో రూ. 7,605కోట్లకు తగ్గించి గిరిజనులను దగా చేసిందని విమర్శించారు. 2024-25 బడ్జెట్‌లో కేవలం రూ. 13వేల కోట్లు మాత్రమే కేటాయించి దేశంలోని 15 కోట్ల మంది గిరిజనులను ఎలా అభివృద్ధి చేస్తారో కేంద్రం సమాధానమివ్వాలన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 12 : గిరిజన సమాజంపై కేంద్ర బడ్జెట్ నిరాశపర్చిందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గిరిజనుల పట్ల కేంద్రం వివక్షత చూపిందని అందుకే గిరిజనులకు బడ్జెట్‌లో సరైన నిధులను కేటాయించలేదని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీనర్సింహస్వామి పూజలు

క్యూలో నిల్చున్న భక్తులు

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 3 : మండలంలోని సింగోటంలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకుడు సంపత్‌కుమార్‌శర్మ పూజలు చేశారు. సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసింది.

క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ

ఆసుపత్రిసిబ్బందితో మాట్లాడుతున్నసివిల్‌జ డ్జిలు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 3 : ఇంటర్నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆలనా కేంద్రంలో శనివారం నాగర్‌కర్నూల్ సివిల్ జడ్జిలు సబితా, మౌనిక క్యాన్సర్ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారు అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఆసుపత్రిలోని వార్డులు పరిశుభ్రంగా లేవని, మరుగుదొడ్ల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వెంట కోర్టు సిబ్బంది ఉన్నారు.

గ్రామపంచాయతీ పాలకవర్గానికి వీడ్కోలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 3 : నల్లమల అటవీతీర సరిహద్దు గ్రామమైన ముక్కిడిగుండం గ్రామపంచాయతీ పాలకవర్గానికి శనివారం గ్రామస్తులు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మాజీ సర్పంచ్ దశరథ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ పార్వతమ్మతోపాటు వార్డుసభ్యులు ఉన్నారు.

కొత్త ఎస్సైకి సమస్యల స్వాగతం

- మిస్టరీగా మిగిలిన చోరీలు..
- 16 నెలలు గడుస్తున్నా దొరకని దుండగులు
- ట్రాఫిక్ సమస్యలు సరేసరి.
- బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం

కల్వకుర్తి, ఫిబ్రవరి 3 : కల్వకుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డికి సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ట్రాఫిక్, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, చోరీలు, గంజాయి వంటి సమస్యలు సవాళ్లు విసరనున్నాయి. వాహనాలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో కల్వకుర్తి ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ సమస్య ప్రధానంగా మారింది. కొత్తగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లలో కొంతమంది యువకులు గంజాయి తాగుతారనే వార్తలు ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పరిపాటిగా మారింది.

మిస్టరీగా మిగిలిన చోరీలు..

కల్వకుర్తి పట్టణంలో 2022 సంవత్సరం సెప్టెంబర్‌లో మూడురోజుల్లో జరిగిన భారీ చోరీలు మిస్టరీగానే నిలిచాయి. చోరీలు జరిగి ఇప్పటికి 16నెలలు గడుస్తున్నా.. దుండగుల జాడలేదు. 2022 సంవత్సరం సెప్టెంబర్ మాసంలో సుభాశ్‌నగర్‌లో తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. 6 తులాల బంగారం, రూ.20 వేల నగదును అపహరించారు. మరుసటిరోజు రాత్రి విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబం పక్క వీధిలో వినాయకుని నిమజ్జనానికి వెళ్లి తిరిగి వచ్చే లోపు ఇంటి తాళం విరగ్గొట్టి చోరీకి పాల్పడ్డారు.55 తులాల బంగారం, రూ.3 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీలో దుండగుని ఫొటో సీసీ కెమెరాల్లో రికార్డుఅయింది. ఆ మరుసటి రోజు సాయంత్రం 6 నుంచి ఏడు గంటల ప్రాంతంలో వాసవీనగర్‌లో ఒక వ్యాపారి ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. 15 తులాల బంగారం, రూ.3.50 లక్షల నగదును అపహరించారు. ఈ చోరీలు జరిగిన నాటి నుంచి దుండగులు దొరుకుతారేమో.. తమసొత్తు తమకు ఇస్తారేమోనన్న ఆశలో బాధితులు ఎదురుచూస్తున్నారు.

ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సమస్యలు..

హైదరాబాద్, పాలమూరు చౌరస్తాలతో పాటు బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. హైదరాబాద్ చౌరస్తాలో మద్యం దుకాణలు ఉన్నాయి. వాటికి అనుబంధంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఉండటంతో వాహన చోదకులు తమ వాహనాలను రోడ్లపైనే నిలుపుతున్నారు. జాతీయ రహదారి కావడంతో ఈ రోడ్డుపై విపరీతమైన రద్దీ ఉంటుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ చౌరస్తాలో మద్యం, హోటళ్ల వద్ద వాహనాలు నిలిపి ఉంచుతుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ట్రాఫిక్ సమస్య వల్ల ప్రమాదాలు జరిగిన ఘనటలు అనేకం ఉన్నాయి. పాలమూరు చౌరస్తా, బస్టాండ్ వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది.

ఖాళీ ప్రదేశాల్లో మద్యం తాగడం..

మద్యం దుకాణాల పక్కనే రోడ్లపై, హోటళ్లు, ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ మందుబాబులు మద్యం సీసాలతో వాలిపోతున్నారు. ఇక్కడ మద్యంతాగొద్దని ఎవరైన అడ్డుతగిలితే దాడులకు తెగబడుతున్నారు. మద్యంమత్తులో ఎక్కడ పడితే అక్కడ మూత్ర విసర్జన చేస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారు. మద్యం మత్తులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. మత్తులో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇదే కాకుండా కొంత మంది యువత గంజాయికి బానిసలయ్యారు. పట్టణ పరిసరాల్లో వెంచర్లలో గంజాయి తాగుతున్నారని సమాచారం. కొత్తగా బాధ్యతలు తీసుకున్నా పోలీస్ అధికారి శాంతి భద్రతల విషయంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యానగర్‌లో చోరీకి పాల్పడి వస్తువులనుచి ందరవందరచేసిన దుం డగులు (ఫైల్)

విదేశాల్లో ఉద్యోగావకాశాలు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటె డ్(TOMCOM) ద్వారా సెమీ స్కిల్డ్ కా ర్మికులకు విదేశాల్లో ఉద్యోగం కల్పించేందు కు కృషి చేస్తున్నట్లు జిల్లా జూనియర్ ఉపా ధి కల్పన అధికారి రాఘవేందర్‌సింగ్ శనివారం ప్రకటనలో తెలిపారు. హోటల్ మే నేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ పూర్తి చే సి హోటల్ పరిశ్రమ (F&B, KITCHEN) లో అనుభవం ఉండి, 22 నుంచి 27 ఏండ్ల వయస్సు వారు అర్హులన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి NATIONL INSTITUTE OF TOURSIUM AND HOSPI TALITY MANAGEMENT, GACHIBOWLI, HYDERABADలో శిక్షణ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.లక్షనుంచి రూ.1.5 లక్షల వరకు జీతం ఇవ్వబడుతుందన్నారు. పూర్తి వివరాలకు 8125251408 నెంబర్‌ను సంప్రదించాలని లేదా hrm-tomcom-letf@telangana.gov.in చూడాలన్నారు.

రేపటి నుంచి ఆలిండియా ఓపెన్ సెలక్షన్స్

● జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి సీతారాం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3: ఆలిండియా ఓపెన్ సెలక్షన్స్ ఆర్మీ బాలుర స్పోర్ట్స్ కంపెనీ MEG & Centre, Sports Ground, Bangaloreలో 5వ తేదీన బాక్సింగ్, హాకీ, ఈత, సెయిలింగ్ విభాగాల్లో బాలుర ఎంపిక ఉంటుందని జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి సీతారాం శనివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 8వ తేదీ వరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8 నుంచి 14 ఏండ్ల (3వ తరగతి పాసై/05.02.2010 నుంచి 04.02.2016 మధ్య జన్మించి) వయస్సు ఉండాలని, 14 నుంచి 16 ఏండ్ల (8వ తరగతి పాసై/05.02.2008 నుంచి 04.02.2016 మధ్య జన్మించి) వయస్సు ఉండాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో మెడల్ గెలుపొందిన వారికి మాత్రమే అనుమతిస్తారన్నారు. ఫ్రీజికల్ పారమీటర్ పరంగా 8నుంచి 14 ఏండ్ల వయస్సు ఉండాలని, ఎత్తు 134-160 సెం.మీ, 29-47 కిలోల బరువు ఉండాలన్నారు. ఒక పాస్ ఫొటో, మరోటి తండ్రితో దిగిన జాయింట్ ఫొటో, ఆధార్‌కార్డు, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న సర్టిఫికెట్లు, పర్సనల్ స్పోర్ట్స్ కిట్‌తో రావాలన్నారు. జనన, కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు విద్యార్హత, క్యారెక్టర్ సర్టిఫికెట్, 6 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కేంద్రీయ విద్యాలయం ఎంఈజీ, సెంటర్, స్పోర్ట్స్ గ్రౌండ్, బెంగళూరులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పూర్తి వివరాలకు 7899481540 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సమన్వయకర్త నియామకం

కొల్లాపూర్, ఫిబ్రవరి 3 : బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కొల్లాపూర్ అధ్యయన కేంద్ర సమన్వయకర్తగా డాక్టర్ రమేశ్‌కుమార్ శనివారం నియామకమయ్యారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ యూనివర్సిటీకి పంపిన ప్రతిపాదనను ఆమోదించి కళాశాలలో కెమిస్ట్రీ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సీ.రమేశ్‌కుమార్‌ను అధ్యయన కేంద్ర సమన్వయకర్తగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారని ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 3: అచ్చంపేట మండలం నడింపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్ఎం అర్జునయ్య, ఉపాధ్యాయులు సామ్యా నాయక్, శంకర్, శ్రీశైలం, స్వాతి పాల్గొన్నారు.

అచ్చంపేటలో నడింపల్లిలోస్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిమ్మాజిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులైనవిద్యా ర్థులు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 3 : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటివారికి బోధించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ ప్రకటన

★ ఫ్యాక్టరీల చట్టం ప్రకారం అర్హులైనవారు అభ్యర్థుల నుండి హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్ జడ్చర్ల యూనిట్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేయడానికి కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండి MBA (HR) / MHRM అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దయచేసి ఆసక్తి ఉన్నవారు సి.వి.లను jdl. recruitment@heterodrugs.com కు పంపండి.
NT-MBNR

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రేపటి నుంచి ఈవీఎం, వీవీప్యాట్ల తనిఖీ

● అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 3 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నుంచి 14వ తేదీ వరకు కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంలరె మొదటిస్థాయిలో తనిఖీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ తెలిపారు. ఇందుకు సంబంధించి శనివారం కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా సవరణ, ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ తదితర అంశాలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజావాణి హాల్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈసీఐ ప్రతినిధులచే ఈవీఎంలు, వీవీప్యాట్ల తనిఖీకి ఆయా పార్టీల ప్రతినిధులు హాజరు కావాలన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 3: ఈనెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకు గానూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లేశ్ మాట్లాడుతూ మున్సిపాల్టీలో పనిచేస్తున్న కార్మికులకు కనిస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పాండు, సాయిలు, సాయికుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం

కోడేరు, ఫిబ్రవరి 3 : సర్పంచుల పదవీ కాలం ముగియడంతో కోడేరులోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచ్, వార్డు సభ్యులను స్థానికులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, స్థానికులు పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న ఇవ్వడంపై హర్షం

అచ్చంపేట. ఫిబ్రవరి 3: మాజీ ఉపప్రధానమంత్రి ఎల్‌కే అద్వానికి కేంద్రం భారతరత్న అవార్డు ప్రకటించడంపై సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీను నాయక్ శనివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రామమందిర ఉద్యమ రథసారథికి భారతరత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చారకొండ, ఫిబ్రవరి 3 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైన ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, ఆధార్‌కార్డు, ఓటీపీ, బ్యాంక్ ఖాతా నెంబర్ తదితర వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు.

డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిసాగు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 3 : మండలంలోని పెద్దకారుపాముల గ్రామ రైతు రాజు వ్యవసాయ పొలంలో అదనపు వ్యవసాయాధికారి జానకిరాములు యాసంగి సీజన్‌లో డ్రమ్‌సీడర్ పద్ధతిపై వరిసాగు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ విధానం చేపట్టడంతో ఖర్చుతోపాటు దిగుబడి అధికంగా వస్తుందన్నారు. ప్రతిరైతు డ్రమ్‌సీడర్ పద్ధతి ద్వారా వరిసాగు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 03: రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం మండల పరిదిలోని సింగారం, ఉప్పునుంతల మండలం రాయిచేడు గ్రామాల్లో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకరావాలని పేదల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలు చేయలన్నారు.ఈ సమావేశాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యానాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లేశ్, సింగారం మాజీ సర్పంచ్ జర్పుల చంద్రునాయక్, శాఖ కార్యదర్శి బక్కయ్య పాల్గొన్నారు.

షీటీంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 3: పట్టణంలోని టంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు షీటీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం హెడ్ కానిస్టేబుల్ పద్మ బాలికలు , మహిళలతో అసభ్యంగా ప్రవర్తించే వారిపై, అల్లరిమూకతో అపరిచిత వ్యక్తులనుంచి తమను తాము ఏవిధంగా రక్షించుకోవాలని, షీటీం వారికి ఏవిధంగా రక్షణ కల్పిస్తుందని వివరించారు. కార్యక్రమంలో వెంకట్, ప్రధానోపాధ్యాయుడు సూరిశెట్టి గణేశ్, ఉపాధ్యాయులు వి.మధు, పి.వెంకటేశ్వర శర్మ, జ యప్రద, విమల, అలివేల, శ్యామ ల, లక్ష్మి, ప్రణయమ్మ తదితరులు పాల్గొన్నారు.